# సింగిల్ పేజీ కథలు

''అదేమిటి? క్షవరానికి వె(ళ్ళి) అప్పుడే వచ్చేసారు?''

భార్య మాటలు వినిపించుకోకుం(డా) ధమ్ముమని కుర్చీలో కూలబడ్డాడు (జా)నకిరాం.

''మాట్లాడరేమండీ!'' సుందర(మ్మ) రెట్టించింది.

''ఏమంటావ్! క్షవరం చేయిం(చు)కుంటే కాని అన్నం పెట్టవా?''

''అదేం మాటండీ!''

## పాపం జానకిరాం

''నలుగుర్లో పట్టుకొని నన్నంత మా(టం)టాడా? వాడికెన్ని గుండెలు? రిటైర్ అ(య్యి)పోయాను కాని..వెధవని వాళ్ళ తమ్ము(డి) కొడుకునీ ఫెయిలు చేసుండేవాణ్ని.''

★★★

''నాన్నగారేరమ్మా!'' కాలేజీ ను(ం)చి అప్పుడేవచ్చిన మురళి అడిగాడు.



''ఇప్పటిదాకా మంగలి కిష్టిగాణ్ని (తిట్టి)పోసి ఇప్పుడే పడుకున్నారు. ఎంద(ుకో) నాకర్థం కాలేదు.''

''ఆ మధ్య మా కాలేజీకి మంత్రిగా(రు) వచ్చి-మీరంతా కట్నాలు పుచ్చుకో(మని) ప్రతిజ్ఞ చేయండన్నారు. పోయిందేముం(ది) మేమంతా చేసాం. ఆ తర్వాత మం(గలి) సంఘం వాళ్ళు మంత్రిగారి దగ్గరకి (వచ్చి) ఇళ్ళస్థలాలు ఇప్పించమన్నారట. మీర(ంతా) వరకట్న నిషేధానికి పాటుపడాలి-'అన్నా(రు) మంత్రిగారు. ఎలాగన్నారు మంగలివా(ళ్ళు). కట్నం ఇచ్చిన వాళ్ళకి పుచ్చుకున్నవా(ళ్ళ)కి క్షవరం చేయద్దని చెప్పారట.'' (చె)ప్పాడు మురళి.

''ఏడ్చినట్టుంది. పుచ్చుక(ున్న) వాళ్ళు-ఇచ్చినవాళ్ళు బోర్డు కట్టు(కుం)టారా?''

''అనేటా అనేటా తెలియడేంటి? అక్కయ్య పెళ్ళికి కట్నం (ఇ)చ్చిన సంగతి ఈ పేటపేటంతకీ తెల్సు. అం(దు)కని నాన్నగార్కి క్షవరం చేయనన్నాడు కిష్టిగాడు.''

★★★

''మంగలి కిష్టిగాడు మనింటికే వచ్చాడండీ'' అంది సుందరమ్మ.

''ఆ వెధవ చేత (చ)చ్చినా చేయించుకోను.''

''కాళ్ళ దగ్గరకి వచ్చి చేస్తుంటే ఎందుకీ బెట్టు?''

''బెట్టుకాదే పట్టు. పట్టుదల! వీళ్ళకే కాని నాకుండదా?''

''అబ్బబ్బ, వాదుల(ా)ట కట్టిపెట్టి ఇలా దగ్గరికి రండి''

''దగ్గరే అయితే అసలు చేయించుక(ోను). రహస్యంగా చేయించుక(ోవ)డానికి నేనేమన్నా కొంపలు (ము)చానా? దార్లు కొట్టానా? (ఎ)ప్పుడో ఏడాది క్రితం అల్లుడి(కి) కట్నం ఇవ్వడానికి. ఇవేళ నా బుర్ర గొరక్కపోవడానికి సంబం(ధం) ఏమిటి?''

సుందర(మ్మ)కి నవ్వాగలేదు.

''నవ్వు(తా)వే! నువ్వూ నవ్వుతావు. నవ్వప్పు(డు)!''

''అదే(మి)టండీ!''

''పాపులా(ర్) కాదంటే నేను క్షవరం చేయి(ంచు)కోను.''

''మరిలాగే ఉండిపోతారా?'' అంది బుగ్గలు నొక్కుకుంటూ.

''గాంధీగారు చెప్పా(రు)గా? ఎవడిపని వాడు చేసుకోవటం ఉత్తమం అని. వెధవది-నెత్తిమీద మిగిలిన ఈ నాల్గు వెంట్రుకలు రాల్చుకోడానికింత (గో)లా? రేపు కత్తి రేటి కొనుక్కొచ్చి నేనే చేసుకుంటాను.''

''అయ్యో! ఇదేం కర్మండీ!''

''కర్మకాదు. మంగలి కిష్టిగాడి గీతోపదేశం''

''అయ్యో! మీరెలా చేసుకుంటారండీ?''

''చేసుకోలేకపోతే...అర్నెల్లపాటు పెంచుకొని తిరపతికి వెళ్ళొస్తా! సరా!''

**-తటవర్తి రామచంద్రరావు**

కె-బ్లాక్, 31-డి, సాకేత్,
న్యూఢిల్లీ-110017.

## తప్పు

ప్యూన్ వచ్చి, ఫోన్ వచ్చిందని చెపితే-వెళ్ళి రిసీవర్ అందుకున్నాను.

''బాబుని తీసుకుని నేను హాస్పిటల్‌కి బయలుదేరుతున్నాను. మీరు వున్నపళంగా బయలుదేరి హాస్పిటల్‌కి రండి'' అంది శ్రీమతి ఏడుపు దిగమింగుకుంటూ.

''బాబుకేమైంది?'' బుల్లెట్‌లా వెలువడిన నా ప్రశ్నకి సమాధానం లేకుండానే అవతల ఫోన్ డిస్‌కనెక్ట్ అయింది. విషయం చెప్పకుండా శ్రీమతి ఫోన్ పెట్టేయడం నన్ను టెన్షన్‌కి గురిచేసింది. ఉదయం స్కూల్‌కి వెళ్ళేప్పుడు బాబు బాగానే వున్నాడు. మరింతలోనే ఏమై వుంటుంది. నాకేమీ తోచలేదు. ఫోన్‌లో శ్రీమతి ఏడవటం చూస్తే ఏదో జరగరానిది జరిగి వుంటుందనిపించింది. లేట్ అవర్స్‌లో కూడా అర్జంటు ఫైలు చూడాల్సి వచ్చి, ఆఫీస్‌లోనే వున్న నేను అప్పటికప్పుడు వర్క్‌కి 'పేకప్' చెప్పి హాస్పిటల్‌కి బయలుదేరాను.

హాస్పిటల్‌కి వెళ్ళేసరికి-డాక్టర్ యింకా రాలేదు. పేషంట్స్ కూర్చోవడానికి వేసిన బల్ల మీద బాబు పడుకోబెట్టబడి వున్నాడు. తాకి చూశాను. టెంపరేచర్ ఏమీ లేదు. శ్వాస కూడా బాగానే తీస్తున్నాడు. స్పృహలో లేడంతే! ప్రాబ్లమ్ ఏమిటో అర్థం కాలేదు.

ఏడుస్తున్న శ్రీమతిని మరేం పర్వాలేదని చెప్పి ఓదార్చి అసలేం జరిగిందని అడిగాను.

శ్రీమతి తెల్లమొహం వేసింది. ''ఏమోనండి..నేను ఆఫీస్ నుంచి వచ్చేసరికి స్పృహ తప్పి వున్నాడు. బుక్సన్నీ తలోదిక్కు విసిరేసాడు. సామానంతా చిందర వందర చేశాడు'' అంది బేలగా.

నాకేమీ అర్థం కాలేదు. మరి ఐదు నిముషాలకి డాక్టర్ వచ్చాడు. రెండు నిమిషాల చెకప్ తర్వాత నాకేసి, శ్రీమతి కేసి, మార్చి మార్చి చూస్తూ, విషయం చెప్పాడు.

నేను, శ్రీమతి తెల్లబోయాము. మరోవిధంగా నమ్మలేకపోయాము కూడా!

డాక్టర్ టేబ్లెట్స్ ఏవో అందిస్తూ ''పిల్లలున్న యింటిలో పెద్దలు నేర్పుగా వ్యవహరించకపోతే ఫలితం ఇలానే వుంటుంది'' అంటూ చిన్నగా మందలించాడు. శ్రీమతి నాకేసి గుర్రుగా చూసింది. నేను తలదించుకున్నాను.

ఇంటికి వస్తున్నంత సేపూ..''ఇదంతా మీవల్లే..మీవల్లే'' గునుస్తూనే వుంది శ్రీమతి దారిపొడవునా.

ఇంటికి వచ్చిన తర్వాత-టేబ్లెట్స్ పొడి చేసి, నీళ్ళల్లో కలిపి, బాబు నోట్లో పోసి,



బ్లాంకెట్ కప్పి, నా గదిలోకొచ్చాను. అనుమానంగా అల్మైరా వేపు చూశాను. తలుపులు తెరిచి వున్నాయి, అల్మైరాలోని సీసా స్థానభ్రంశం చెంది వుంది. సీసాలోని ద్రవం తగ్గి వుంది. నేల మీద పడి వున్న స్టీలు గ్లాసు ఫ్యానుగాలికి అటు, ఇటు వూగుతూ శబ్దం వస్తూంది. చప్పున వంగి గ్లాసందుకుని వాసన చూశాను. అదే వాసన..? 'కంజప్షన్ ఆఫ్ ఆల్కహాల్' డాక్టర్ చెప్పింది నిజమే! కాని..నిండా పదేళ్ళయినా నిండని బాబుకి అసలు తాగాలనే ఆలోచన రావడమేమిటి?

అప్పుడే అటుగా వచ్చిన శ్రీమతి నా చేతుల్లోంచి గ్లాసందుకుని, వాసన చూసి, ''ముందునించే నేను మొత్తుకుంటూనే వున్నాను. చిన్నపిల్లలున్న యింటిలో ఇలాంటి అలవాట్లు కూడదని. ఇప్పుడు చూడండి! ఏమైందో'' గ్లాసు దూరంగా విసిరికొట్టి విసవిసా వంటింట్లోకి వెళ్ళిపోయింది.

నిజమే! శ్రీమతి మాటల్లో ఎంతైనా నిజం వుంది. గతంలో ఎప్పుడూ నేను బయటే తీసుకునేవాడిని. కాని ప్రొహిబిషన్ వచ్చి సడలించిన తర్వాత, కూడా బార్లు తెరకపోవడంతో తప్పనిసరై ఇంట్లోనే పుచ్చుకుంటున్నాను. అయితే నాకర్థం కానిది నన్ను చూసే బాబు ఇలా చేశాడా? అని.

ఆలోచిస్తుంటే క్రమంగా నాకొక విషయం స్ఫురించింది.